## కేటీఆర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నేత



కేటీఆర్ ను సన్మానిస్తున్న నరసింహ

కందుకూరు, ఫిబ్రవరి 19: ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నరసింహ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసి శాలువాతో సన్మానించారు. మాదిగలకు తమ పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఆయన వెంట పలువురు బీ ఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక భద్రతా చట్టాన్ని రూపొందించాలి



నిరసన చేపట్టిన సీఐటీయూ నాయకులు

మన్సురాబాద్, ఫిబ్రవరి 19: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రమాదకరమైన సెక్షన్ 106(1),(2) ను వెంటనే రద్దుచేసి రవాణా రంగాన్ని రక్షించాలని రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాములు కోరారు. రోడ్డు రవాణా రంగాన్ని రక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, హయత్‌నగర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో హయత్‌నగర్ కుంట్లూరు రోడ్డు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌వీ యాక్ట్ 2019ని రాష్ట్రంలో అమలు చేయకుండా ఈ చట్టాన్ని ఉపసంహరించుకునేలా కేంద్ర ప్రభుత్వం మీద రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఆటో, క్యాబ్, బస్సు తదితర అన్ని రకాల ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయడంతో పాటు ఇన్‌కంటాక్స్ పరిధిలో లేని అసంఘటిత రంగ కార్మికులకు నెలకు రూ. 7,500 జీవనభృతిని చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు అశోక్‌గౌడ్, యూనియన్ నాయకులు రమేశ్, రామన్, రాంపల్లి యాదయ్య, కురుమ రాజు, చిరంజీవి, శ్రీహరి, సదా, శ్రీనివాస్, వెంకటేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో చెరగని ముద్ర

**ప్రతి ఇంటికీ తాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌దే**
**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



వాటర్ పైప్‌లైన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్, ఫిబ్రవరి 19 : పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెరగని ముద్ర వేశారని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్, విశాఖనగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్ స్వప్న వెంకట్‌రెడ్డితో కలిసి వాటర్ సరఫరా లైన్‌ను ఆమె ప్రారంభించారు. కాలనీల్లో పర్యటించి పెండింగ్ పనుల గురించి ఆరా తీశారు. త్వరగా పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించాలన్న సంకల్పంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పనిచేశారన్నారు. ప్రణాళిక బద్ధంగా అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. నీటి సమస్యను పరిష్కరించాలని గతంలో కేసీఆర్‌ను అడగగా నగర శివారు ప్రాంతాలకు రూ.1200 కోట్లు కేటాయించారని ఆమె గుర్తు చేశారు. మహేశ్వరం నియోజకవర్గానికి రూ.380 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.

**కాంగ్రెస్ పాలనలో..**

సంవత్సర కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదన్నారు. వచ్చిన నిధులను కూడా రద్దు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయించాలన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీలో నిధులు రద్దు చేయడంతో పనులు ఆగిపోయాయన్నారు. పార్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కమ్యూనిటీ హాల్స్, మహిళా భవనాల ఏర్పాటుకు చొరవ తీసుకుంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈ జ్యోతి, ఏఈ వినిల్‌గౌడ్, బీఆర్ఎస్ బడంగ్‌పేట అధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ కార్పొరేటర్ రాంరెడ్డి, శేఖర్‌రెడ్డి, కృష్ణ, కాలనీ అధ్యక్షుడు సుభాశ్‌రెడ్డి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

## అసత్య ఆరోపణలు మానుకోవాలి

**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని బీజేపీ నేతలు విమర్శించడం సరికాదు**
**నాలా కబ్జాపై బహిరంగ చర్చకు రండి**
**బీఆర్ఎస్ నేతలు ఆనంద్‌రెడ్డి, రామిడి రాంరెడ్డి**

బడంగ్‌పేట, ఫిబ్రవరి 19: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అనుచరులు నాలాను కబ్జా చేశారని బీజేపీ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు పెద్దబావి ఆనంద్‌రెడ్డి, రామిడి రాంరెడ్డి, పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, భీమిడి జంగారెడ్డి మండిపడ్డారు. బుధవారం ఆనంద్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2007 సంవత్సరంలో ఆనంద్‌రెడ్డి ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేస్తే ఇప్పుడు కబ్జా చేసినట్లు బీజేపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారు ఆరోపించారు. నాలాలో మట్టి పోసి పూడ్చివేసింది బీజేపీ నాయకులే కదా అని తెలిపారు. నియోజకవర్గ బీజేపీ నాయకుడు అందెల శ్రీరాములు రికార్డులు పరిశీలించకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. 2007 సంవత్సరంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గంలో లేరన్నారు. ఆమె లేని సమయంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తే ఆమెకు ఏం సంబంధం అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లోని కార్పొరేటర్లు ఈ విషయాన్ని కౌన్సిల్ సమావేశంలో ఎందుకు చర్చించలేదన్నారు. కబ్జా చేస్తున్న వారు, నాలాలను పూడ్చుతున్న వారు బీజేపీ నాయకుల వెనకాల ఉంటే కనిపిస్తలేదని అన్నారు. శివసాయి నగర్ డ్రైనేజీ సమస్యకు పెద్దబ్బాయి ఆనందరెడ్డి దగ్గర ఉన్న ఫంక్షన్‌హాల్ నాలాకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

**బడంగ్‌పేట అభివృద్ధికి సబితారెడ్డి కృషి**

మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి పెద్దపీట వేసింది సబితా ఇంద్రారెడ్డి అని ఆనంద్‌రెడ్డి, రామిరెడ్డి రాంరెడ్డి అన్నారు. గతంలో బడంగ్‌పేట రోడ్డు ఎలా ఉండేది, ప్రస్తుతం ఎలా ఉందో చూస్తే తెలుస్తుందన్నారు. గతంలో నీటి సమస్య ఏ విధంగా ఉండే ప్రస్తుతం నీటి సమస్యను ఎలా పరిష్కరించారో చూస్తే అర్థమవుతుందన్నారు. బీజేపీ నాయకులు కళ్లులేని కబోదులుగా వ్యవహరిస్తే అభివృద్ధి ఎలా కనిపిస్తుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి



ఎంపీడీవో సరితకు వినతిపత్రం అందజేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

కందుకూరు, ఫిబ్రవరి ,19: మండలంలో సమగ్ర సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలని మండల టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రవి, రాములు కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బానోతు సరితకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగలన సర్వేలో ఉపాధ్యాయులు పాల్గొన్నారని, సర్వేలో జనరల్ హాలిడేస్‌లలో కూడా పని చేసినందుకు, ప్రభుత్వం సీసీఎల్‌లను మంజూరు చేసిందన్నారు. వీటిని పొందడానికి అవకాశం కల్పించాలని కోరారు. అదే విధంగా సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. అనంతరం ఎంపీడీవో సరిత సానుకూలంగా స్పందించి త్వరలోనే అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండలం నాయకులు బక్యానాయక్, వి మహేశ్, జైపాల్ పాల్గొన్నారు.

## కుల గణన సర్వేలో ప్రజలు పాల్గొనాలి



కుల గణన సర్వేలో పాల్గొన్న బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాశ్, టీపీసీసీ ప్రతినిధి ప్రభాకర్‌రెడ్డి

మన్సురాబాద్, ఫిబ్రవరి 19: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాశ్ సూచించారు. మన్సురాబాద్ డివిజన్ పరిధి మధురానగర్ తదితర కాలనీల కమ్యూనిటీ హాళ్ల ప్రాంగణాల్లో నిర్వహించిన కులగణన సర్వేకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్వహించిన కులగణన సర్వేలో పాల్గొనని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి ప్రభాకర్‌రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

మన్సురాబాద్, ఫిబ్రవరి 19: పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి కోరారు. నాగోల్ డివిజన్ జైపురికాలనీకి చెందిన గుండ సోమయ్య విద్యార్థుల అవసరాల కోసం రూ. 10వేల విలువైన బీరువాను బుధవారం జైపురి కాలనీలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ క్వాలిఫైడ్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో బోధనలు నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతరెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ నేటి తరానికి ఆదర్శం

**శివాజీ విగ్రహాలకు నివాళులర్పించిన పలువురు నేతలు**



ఎల్బీ నగర్ వార్డు కార్యాలయం వద్ద జరిగిన శివాజీ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

కందుకూరు ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి ఆధ్వర్యంలో సుధాకర్‌రెడ్డి, భీమ్ రెడ్డి దయాకర్‌రెడ్డి, కృష్ణకుమార్, రఘునందన్, చెన్నారెడ్డి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అదేవిధంగా కందుకూరు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెన్నకేశవులు, లక్ష్మణ్, లింగయ్య, నరసింహ, కృష్ణా, రవి, ముఖేశ్, కొండల్, ఉపేందర్, అనిల్ సిద్ధు, నరేందర్, శీను, కార్తీక్, రాజేశ్ పాల్గొన్నారు. గుమ్మడవెల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కులాలకతీతంగా శోభాయాత్ర నిర్వహించారు.

**ఆర్కేపురం :** ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ బస్టాప్ వద్ద ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతి కార్యక్రమానికి సామాజిక సేవావేత్త చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శివాజీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఖిల్లా మైసమ్మ ఆలయ చైర్మన్ సురేశ్‌కుమార్, రాజూనాయక్, ఎల్బీనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, ఎస్ఐ మల్లయ్య, సైదులు, జహంగీర్, పాండు, స్వామియాదవ్, కుమార్, రాజు, దిన్ను, విశాల్, కిరణ్, పుష్ప, రవి ఉన్నారు.

**బడంగ్‌పేట్ :** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు భిక్షపతి, తులసీముఖేశ్ ఆధ్వర్యంలో చందన చెరువు కట్టపై శివాజీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు సోమేశ్వర్, మధు, మాజీ కార్పొరేటర్లు రాజు, గౌరీ శంకర్, నాయకులు ఉన్నారు. అదే విధంగా మహేశ్వరం, తుక్కుగూడ, మీర్‌పేట్, బడంగ్‌పేట తదితర ప్రాంతాల్లో బీజేపీ నాయకులు శోభాయాత్రను నిర్వహించారు.

**ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. చైతన్యపురి సాయినగర్ వద్ద శివాజీ విగ్రహానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు మల్లేశం, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, కార్పొరేటర్ పవన్‌కుమార్, శివ ఓజా, మహేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

ఎల్బీనగర్ వార్డు కార్యాలయంలో వద్ద నిర్వహించిన శివాజీ జయంతిలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, తిలక్, నరేశ్ పాల్గొన్నారు.

కొత్తపేటలో సంగ్రామం ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ జయంతిలో కార్పొరేటర్ పవన్‌తో పాటుగా నాయకులు పాల్గొన్నారు.

**వనస్థలిపురం:** మా భూమి సాహితీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో చింతలకుంటలోని వాసవీ నిలయంలో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా అదనపు జడ్జి కె.మురళీ మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు నరసింహప్రసాద్, నాగిరెడ్డి, ఉదయశంకర్, చావా కేశవరావు, పద్మలత, శరణ్య, అలివేలు మంగ, పవన్ పాల్గొన్నారు.

మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ నరసింహారెడ్డి శివాజీ పార్క్‌లో నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతిలో పాల్గొని శివాజీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణగుప్తా, మాధవరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

**మలక్‌పేట :** మూసారాంబాగ్ డివిజన్‌లోని కృష్ణ తులసి నగర్ కమ్యూనిటీహాల్, బాల దానమ్మ బస్తి, టీ జంక్షన్, స్వామి వివేకానంద పాఠశాల చౌరస్తా వద్ద రంజిత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మిమధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రెడ్డి, రంజిత్, భరత్, సంపత్, హరిగౌడ్, చందు, గణేశ్, లక్ష్మణ్, మురళి పాల్గొన్నారు.

# డ్రగ్స్ సమాచారం 1908కి ఇవ్వండి



మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

రామంతపూర్, ఫిబ్రవరి 19: తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సహకారంతోఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారాన్ని చేపట్టారు. ఎన్ఎస్ ఎస్ వలంటీర్లకు యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా ఒక రోజు శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఎన్ఏస్పీ సీఐ రాంప్రసాద్ మాట్లాడుతూ డ్రగ్స్ బాధిత కేసులను వాటి పరిణామాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా1908కి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె విజయ్‌కుమార్,ఎన్ఎస్ఎస్ పీవో జె.విశ్వనాథ్‌కుమార్, సీఐ ఎలక్షన్‌రెడ్డి, ఎస్సై చిరంజీవి,అకాడమిక్ కోఆర్డినేటర్ కె.గీత, డా.జి. తిరుపతయ్య, అధ్యాపకులు డా.సీహెచ్‌సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, పి.విజయ్‌కుమార్, డా.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై సీపీఎం ఆందోళనలు



సీపీఎం మండల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**పోచారం, ఫిబ్రవరి19:** పోచారం మున్సిపాలిటీలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై సీపీఎం నాయకుల యకులు చింతల యాదయ్య, ఎన్.సబితల ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టాలని బుధవారం జరిగిన మండల సీపీఎం సమావేశంలో నిర్ణయించారు.పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో రెండు రోజుల దీక్షను చేపట్టి జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అనంతరం హైడ్రాకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించినట్లు సీపీఎం నాయకులు వివరించారు.

# దశలవారీగా సమస్యల పరిష్కారం



కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుజాతనాయక్

వనస్థలిపురం, ఫిబ్రవరి 19 : అభివృద్ధిని రాజకీయాలకతీతంగా చూడాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ అన్నారు. బుధవారం డివిజన్‌లోని సప్తగిరి కాలనీలో పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో ఉన్న అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామన్నారు. జీహెచ్ఎంసీ, ప్రభుత్వం నుంచి కావాల్సిన నిధులను తీసుకురావడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వరరెడ్డి, భాస్కర్, డివిజన్ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి, సదాశివుడు, వేణుగోపాల్‌యాదవ్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్‌గౌడ్, సత్యనారాయణ, కాలనీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## పాత కోర్టు భవనం కూల్చివేత



పాత కోర్టు భవనాన్ని కూల్చివేయిస్తున్న దృశ్యం

ఆర్కేపురం, ఫిబ్రవరి 19 : సరూర్‌నగర్ హుడా కాంప్లెక్స్ పరిధిలోని సరూర్‌నగర్ పాత కోర్టు భవనంలో నిర్వహిస్తున్న కమర్షియల్ కాంప్లెక్స్ భవనాన్ని హెచ్ఎండీఏ అధికారులు కూల్చివేశారు. ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఈ భవనంలో గతంలో రంగారెడ్డి జిల్లా కోర్టును నిర్వహించేవారు. 2008లో కోర్టును ఎల్బీనగర్‌కు తరలించారు. భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న నిర్మాణాలను లీజుకు ఇవ్వగా అందులో షాపులు నిర్వహించేవారు. భవనం శిథిలావస్థకు చేరిందని, నివాసయోగ్యం కాదని ఇంజినీరింగ్ అధికారులు హెచ్ఎండీఏకు నివేదిక ఇచ్చారు. దీంతో అధికారులు ఇటీవల దుకాణాలను ఖాళీ చేయించి బుధవారం కూల్చివేశారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం



కందుకూరు, ఫిబ్రవరి 19: మండల పరిధిలోని నేదునూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసశర్మ మాట్లాడుతూ విద్యార్థులకు మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని అన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ గ్లోరి, ఉపాధ్యాయులు సురేశ్, కృష్ణ, వెంకటేశ్, కరుణాకర్, శ్రీవాణి, కౌసల్య, బషీర్, ఉపాధ్యాయులు, హరిత, వైష్ణవి, భావన కృతిక్, శివమణి, తేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## టెక్‌ఫార్మా సంప్రతి 2025 ప్రారంభం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీ.వీ.ఆర్. మోహన్‌రెడ్డి

**పోచారం, ఫిబ్రవరి19:** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నల్ల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం టెక్‌ఫార్మా సంప్రతి 2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సైయింట్ లిమిటెడ్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ డి.వి.ఆర్. మోహన్‌రెడ్డి పాల్గొని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. కళాశాల వైస్ చైర్మన్ నల్ల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 22 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ప్రజెంటేషన్,యాప్ ఎక్స్‌పో,షార్ట్ ఫిలిం,వివిధ రకాల ఈవెంట్‌లను నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సి.వి కృష్ణారెడ్డి డీన్‌లు,ప్లేస్‌మెంట్ అధికారులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఐతో అద్భుతాలు సాధించవచ్చు

**మేడ్చల్, ఫిబ్రవరి 19:** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో అద్భుతాలు సాధించవచ్చని జైపూర్ ఎన్ఐటీ సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ రమేశ్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం సీఎస్‌సీ, ఏఐఎంఎల్ అండ్ ఆర్ అండ్ డి సెల్ ఆధ్వర్యంలో 'ఏఐ ఫార్ సెక్యూరిటీ అండ్ సెక్యూరిటీ ఫార్ ఏఐ, డిజిటల్ ట్విన్' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీలత, అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్‌రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ డాక్టర్ అమజాన్ షేక్, డాక్టర్ వెంకట్, పీఆర్ఓ రవి సుధాకర్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, ఫిబ్రవరి 19 : ఇంద్రనగర్, శివాలయం 11కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ కె.కె.రామకృష్ణ తెలిపారు. ఇంద్రనగర్ ఫీడర్ పరిధిలో 11:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ఆటోనగర్, బాలాజీనగర్, చిత్రసీమ కాలనీ, కాస్మో పాలిషన్‌కాలనీ, ఇంద్రనగర్, జడ్జస్‌కాలనీ, మల్లికార్జున్‌నగర్, మన్సూరాబాద్ విలేజ్, ప్రశాంత్‌నగర్, శైలజపురికాలనీ, శుభోదయకాలనీ, శ్రీసాయినాథ్‌కాలనీ, శ్రీనివాసనగర్, సూర్యోదయనగర్, విజయశ్రీకాలనీ, వివేకానందనగర్‌కాలనీ పరిసర ప్రాంతాలు. శివాలయం ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు శివాలయం టెంపుల్, ఐసీఎస్‌సీ బ్యాంక్, సాయినగర్, గీత హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

**చంపాపేట పరిధిలో..**

చంపాపేట : విద్యుత్ మరమ్మతుల కారణంగా చంపాపేట విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చంపాపేట ఏఈ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుల్తాన్ వాల్యా 11కేవీ ఫీడర్ ప్రాంతాల్లోని కటికోనికుంట, చంపాపేట ఓల్డ్ విలేజీ, సాయిరాంనగర్ కాలని, సుల్తాన్ వాల్యా, చంపాపేట బస్తీ దావఖాన, రాజిరెడ్డి నగర్ కాలని, చంపాపేట మజీద్ గల్లీ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలియజేశారు.

## మహిళా అదృశ్యం



అరుణ (ఫైల్)

బడంగ్‌పేట, ఫిబ్రవరి 19 ఓ మహిళ అదృశ్యమైన ఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నాగరాజు కథనం ప్రకారం ఆదర్శనగర్ భూపేశ్‌గుప్తా నగర్ కాలనీకి చెందిన కొర్ర అరుణ(30) గత నెల 23న తెల్లవారుజామున ఇంట్లో నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిన ఆమె అదృశ్యమైనట్లు సీఐ తెలిపారు. ఆచూకీ ఇంతవరకు లభించకపోవడంతో ఆమె భర్త అమర్ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




బస్తీ వాసులకు మందులు అందజేస్తున్న నిర్వాహకులు

సైదాబాద్ ఫిబ్రవరి 19: సైదాబాద్ డివిజన్ పరిధిలోని శంకేశ్వర్ బజార్ బస్తీలో బుధవారం డివైన్ వాల్డ్ సోషల్ సర్వీస్ సొసైటీ ప్రతినిధి సురేశ్ సహకారంతో మౌంట్ ఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తి వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ శిబిరంలో హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ మంజుల, బస్తీ నాయకులు నర్సింహ, జయమ్మ, ఇందిర, స్వాతి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

**చర్లపల్లి, ఫిబ్రవరి 19:**కాప్రా సర్కిల్ పరిధిలో చేపట్టిన తాగునీటిపైప్‌లైన్,భూగర్భ డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలని వాట ర్ వర్క్స్ ఏజీఎం సతీష్ సూచించారు. కుషాయిగూడలో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన వాటర్‌వర్క్స్ మేనేజర్ సందీ ప్, స్థానిక కాలనీవాసులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను స్థానికు లు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్, రైల్వే బోర్డు సభ్యులు లక్ష్మణ్‌గౌడ్, వెంకటేశ్వర్లు, నాధం,బ్రహ్మాచారి, గణేశ్‌గౌడ్, నందు పాల్గొన్నారు.